WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం


2-2-2025



## కేంద్ర బడ్జెట్.. అంకెల గారడీ

### ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విమర్శ

ఖమ్మం, ఫిబ్రవరి 01, మహా: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీగా మారిందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విమర్శించారు. ప్రజలకు లాభం కలిగించే విధంగా ఏ అంశం కూడా ప్రస్తావించలేదు. రాష్ట్ర అవసరాలను పూర్తిగా విస్మరించిందని ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో కలిసి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.



02



## కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీవ్ర నిరాశ

- తాతా మధుసూదన్, ఎంఎల్సీ
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఖమ్మం

02



# ప్రకృతిని దోచేస్తున్న అవినీతిగాంధారం

- అటవీశాఖలో అధికారుల అక్రమాలు
- అనుమతుల కోసం ధరలు ఫిక్స్ చేసిన అధికారులు
- అధికారులు, వ్యాపారుల కనుసన్నల్లో తరలిపోతున్న కలప
- అనుమతులు కొంత తరలింపు మరింత

03




ఖమ్మం, మహా

ప్రకృతిని పరిరక్షించడంలో అటవీ శాఖ ప్రధాన పాత్ర పోషిస్తుంటే, ఈ శాఖలోనే విస్తరించిన అవినీతి, అక్రమాల పరిస్థితి రోజురోజుకు పెరుగుతోంది. అడవుల పరిరక్షణ కోసం ఉద్దేశించిన చట్టాలు, నిబంధనలు ఇవాళ అమలు కాని పరిస్థితుల్లో ఉన్నాయి. దీనితో, ప్రభుత్వ ఆత్మ విశ్వాసం, ఆదాయం, పర్యావరణ పరిరక్షణ అన్నీ ముడిపడి ఉన్న వ్యవస్థ కూలిపోయింది. ముఖ్యంగా, కలప వ్యాపారం గుండా అటవీశాఖలో జరిగే అవినీతి ఒక పెద్ద సమస్యగా మారింది.



## ఖమ్మంలో నకిలీ కరెన్సీ తయారీ గుట్టురట్టు

### హైదరాబాద్‌లో విక్రయ యత్నం విఫలం

హైదరాబాద్, ఫిబ్రవరి 1. మహా: నకిలీ కరెన్సీ ముఠా అరెస్టుతో హైదరాబాద్‌లో సంచలనం నెలకొంది. పాత నేరస్తుడిగా గుర్తింపు పొందిన గుంటూరు వాసి పి. మురళీ కృష్ణ నకిలీ కరెన్సీ ముద్రణకు పాల్పడుతుండగా, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం అతడిని అరెస్ట్ చేశారు.

04

FOLLOW: @ANNTELUGU
2-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

## కేంద్ర బడ్జెట్ 2025-26:
# తెలంగాణకు తీవ్ర నిరాశ



**ఖమ్మం, ఫిబ్రవరి 01, మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్రంగా నిరాశపరిచింది. నిధుల కేటాయింపులో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని రాష్ట్ర రాజకీయ వర్గాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. తెలంగాణ ప్రాజెక్టులు, అభివృద్ధి పథకాలకు మోడీ ప్రభుత్వం కనీస నిధులు కేటాయించకపోవడంతో రాష్ట్ర ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. రాష్ట్రానికి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా, రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అలాగే, ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ముందు రాష్ట్ర హక్కులను సమర్థంగా వినిపించలేకపోయారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు కేవలం అలంకారప్రాయమైన మంత్రులుగా మిగిలిపోయారని విమర్శిస్తున్నారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రుల తీరు, రాష్ట్ర నిధుల కేటాయింపుపై వారి వైఖరి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తెలంగాణకు ప్రత్యేక హోదా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన రైల్వే మార్గాలు, ఎయిర్ పోర్ట్‌లు, నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయింపులు చేయలేదు. రాష్ట్రానికి ఐఐటి, ఐఐఎం, నవోదయ విద్యాలయం లాంటి విద్యాసంస్థలు అవసరమని ఎన్నాళ్ల నుంచో విజ్ఞప్తి చేస్తున్నా, ఈసారి కూడా కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూల్‌లు ఉన్నప్పటికీ తెలంగాణకు ఇప్పటికీ కేటాయించలేదని, ఇది రాష్ట్ర పట్ల కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న వివక్షకు నిదర్శనమని రాష్ట్ర నేతలు విమర్శిస్తున్నారు. బీహార్ రాష్ట్రానికి ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక నిధులను కేటాయించినప్పటికీ, తెలంగాణకు అన్యాయం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. మరోవైపు, ఆదాయపన్ను (ఇన్‌కమ్ టాక్స్) విషయంలో మధ్య తరగతి ప్రజలకు కేంద్రం ఊరట కల్పించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్.. అంకెల గారడీ

## ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విమర్శ

**ఖమ్మం, ఫిబ్రవరి 01, మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీగా మారిందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విమర్శించారు. ప్రజలకు లాభం కలిగించే విధంగా ఏ అంశం కూడా ప్రస్తావించలేదు. రాష్ట్ర అవసరాలను పూర్తిగా విస్మరించిందని ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో కలిసి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రధాన పారిశ్రామిక వృద్ధి ప్రాంతంగా ఉన్న కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నా.. కేంద్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బృందం ఇటీవలే సర్వే నిర్వహించినా.. బడ్జెట్‌లో కనీస ప్రస్తావన కూడా లేకపోవడం గమనార్హం. భద్రాచలం దక్షిణ అయోధ్యగా పేరొందినా.. కేంద్రం నిధులు కేటాయించకపోవడం విస్మయానికి గురిచేసిందని వ్యాఖ్యానించారు. ఐటీ పరిశ్రమలకు కేంద్రబిందువైన హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ ప్రకటించాలని 2023లోనే ప్రతిపాదించినా.. ఇప్పటికీ స్పష్టత లేకపోవడం ఆశ్చర్యకరమన్నారు. క్యాన్సర్ సెంటర్, బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీపై ప్రస్తావించినా.. వాటి అమలులో రాష్ట్ర ప్రభుత్వ సహకారం కావాలని చెప్పడం కేంద్ర విధాన వైఫల్యాన్ని స్పష్టంగా చాటుతోందని అన్నారు. కేటాయించిన నిధులపై స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళనకరమని చెప్పారు.



### ఉపయోగంలేని బడ్జెట్: రఘురామరెడ్డి విమర్శ

ఏడు కోట్ల మందికి క్రెడిట్ కార్డులు ఇస్తామని కేంద్రం ప్రకటించడాన్ని ఖండించిన ఆయన.. దేశ వ్యాప్తంగా అర్హుల సంఖ్య అంత తక్కువేనా అని ప్రశ్నించారు. బీహార్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఈ బడ్జెట్ రూపొందించినట్లు అనిపిస్తోందని విమర్శించారు. ఉద్యోగులకు రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ప్రకటించడాన్ని స్వాగతించినా.. విశ్రాంత ఉద్యోగుల గురించి పట్టించుకోకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్ కేవలం పైపై గణాంకాల కే పరిమితమై.. ప్రజలకు ఎలాంటి ఉపయోకరం కానివ్వలేదని రామ సహాయం రఘురాం రెడ్డి ఆరోపించారు.

## ఉపాధిహామీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని వినతి



**మధిర రూరల్, ఫిబ్రవరి 1 , మహా:** మధిర మండల పరిషత్ కార్యాలయం లో పని చేస్తున్న ఉపాధిహామీ సిబ్బందికి గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని, కుటుంబ పోషణ కూడా భారంగా ఉందని.. ప్రభుత్వం వెంటనే స్పందించి మూడు నెలల జీతాలు వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారసులను పంపించాలని కోరుతూ ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఎం పి డి ఓ బి వెంకటేశ్వర్లు గారికి ఉద్యోగులు అందరూ కలిసి వినతిపత్రం అందించారు. రాష్ట్ర జె ఏ సి పిలుపు మేరకు ఈ రోజు ఉద్యోగులు నల్ల బ్యాడ్జి లు ధరించి పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏ పి ఓ సూదిని జానకిరామిరెడ్డి, జె ఇ బొల్లెద్దు విజయ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ లు రేలచర్ల అనిల్ కుమార్, బోడేపూడి వాణి, గుజ్జర్లపూడి శాంతయ్య, కంప్యూటర్ ఆపరేటర్ లు సుగ్గల గిరీష్, అదరం సుజాత లు పాల్గొన్నారు.

## జేబియం క్యాంపస్ డ్రైవ్కు 61 మంది విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 1, మహా:** ప్రముఖ అంతర్జాతీయ ఆటో రంగ సంస్థ జేబియం గ్రూప్ సంస్థకు తమ కళాశాలకు చెందిన 61 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఆటో రంగంలో పెరుగుతున్న ఆదరణ దృష్ట ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని కృష్ణ అభిప్రాయ పడ్డారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ఎంపికలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని వారు సూచించారు.

## నగరంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 1, మహా:** మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య శనివారం ఖమ్మం నగరంలో పర్యటించి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. 120 మంది వర్కర్లతో నిర్వహించిన ఈ డ్రైవ్‌లో ముఖ్యంగా కాలువలు, రోడ్లపక్కన ఉన్న పిచ్చి మొక్కలు, డిబ్రిస్, చెత్తకుప్పలు శుభ్రం చేయబడ్డాయి. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో ప్రతి కాలువను శుభ్రపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. కాలువలోని పూటకిని తొలగించి, నీరు ఎక్కడ ఆగకుండా నిర్ధారించారు. అంగరంగ వైకల్యంగా మారిన కాలువలను తక్షణమే ట్రాక్టర్ ద్వారా తరలించారు. రోడ్డు వెంట ఉన్న పిచ్చి మొక్కలు మరియు చెత్తను తొలగించి, ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచేందుకు సంబంధిత సానిటరీ సూపర్వైజర్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ చర్యలు ద్వారా డివిజన్లలో ఎక్కడా కాలువలు శుభ్రంగా లేకుండా, రోడ్డు వెంబడి చెత్త మరియు పిచ్చి మొక్కలు కనిపించకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.



## తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం అన్యాయం



**ఖమ్మం, ఫిబ్రవరి 1 , మహా:** పార్లమెంట్ లో వరుసగా 8వ సారి జాతీయ బడ్జెట్ (కేంద్ర బడ్జెట్)ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ కు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 50 లక్షల 65వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, తెలంగాణకు ప్రత్యేకంగా ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం ఆయనకు తీవ్ర నిరాశ కలిగించింది. "ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల్ని మరోసారి నిరాశపర్చింది," అని చెప్పారు. ఎంపీ వద్దిరాజు, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్, ఢిల్లీ రాష్ట్రాలకు వరాల జల్లు కురిపించిన విధానాన్ని ధిక్కరించారు. బీహార్ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటును ప్రకటించినప్పటికీ, తెలంగాణలోని మామూనూర్, కొత్తగూడెం, ఆదిలాబాద్ లలో విమానాశ్రయాలను గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడం ఆయన అభిప్రాయంతో శోచనీయం. ఈ విషయంలో పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడును స్వయంగా కలిసిన ఆయన, వినతిపత్రం ఇవ్వడంతో పాటు, విమానాశ్రయాల ఏర్పాటు గురించి బడ్జెట్ లో ప్రస్తావన ఇవ్వాలని కోరినప్పటికీ, ఆ విషయంలో నిర్ణయం తీసుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

FOLLOW: @ANNTELUGU
2-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## ట్రాలీ ఆటో ప్రమాదం

**వైరా, ఫిబ్రవరి 1 , మహా:** వైరా మండలం స్టేజీ పినపాక బ్రిడ్జి సమీపంలో టైరులు పగిలి ట్రాలీ ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న 11మంది మొక్కజొన్న కూలీల్లో ముగ్గురు గాయపడినట్లు సమాచారం. ట్రాలీ ముందు టైరు పేలిపోవడంతో వాహనాన్ని డ్రైవర్ కంట్రోల్ చేయలేక పోయాడు. దీంతో వాహనం రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది. గాయపడిన కూలీలను వెంటనే స్థానికులు, పోలీసులు ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు సమాచారం అందించిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆసుపత్రికి పంపించారు. ఈ ప్రమాదం తరువాత,స్వల్ప గాయాలతో బయటపడ్డారు .దీంతో వ్యవసాయ కూలీలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నగర పాలక సంస్థలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల గడువు పెంపు

**ఖమ్మం, ఫిబ్రవరి 1, మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల ఎల్ఆర్ఎస్ (లెగల్ రూల్ సెటిల్మెంట్) దరఖాస్తులు 2025 మార్చి 31 లోపు పూర్తిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజా ఆదేశాలు జారీ చేసింది. జీవో నెంబర్ 131 135 ప్రకారం 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసిన వారికి ఈ సమాచారం అందింది. ఈ ప్రకారం, ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడింది. దరఖాస్తుదారులు తమ ఫీజు సమాచారం అందుకున్న తర్వాత, 2025 మార్చి 31 లోపు ఫీజు చెల్లించి ప్రక్రియ పూర్తిచేసుకోవచ్చు. ఇంకా పూర్తి చేయని దరఖాస్తులను కూడా 2025 మార్చి 31 లోపు పూర్తి చేయించుకోవచ్చు. ఈ ప్రక్రియ ద్వారా ఖమ్మం నగరంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పూర్తి చేసేందుకు అధికారిక సహాయం అందించబడుతుంది. దరఖాస్తుదారులు ఈ గడువు లోపు తమ అవసరాలను తీర్చుకునేందుకు హెల్ప్ డెస్క్ ను సంప్రదించవచ్చు.

## గుండె భద్రంగా వుంటేనే ఆరోగ్యం

**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 01, మహా:** ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం కాపాడుకోవాలంటే ముందు అత్యంత కీలకమైన గుండె ఆరోగ్యకరంగా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిమ్స్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్, ప్రముఖ హార్ట్ డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచించారు.గత ఎనిమిది సంవత్సరాలుగా బోడిపూడి విజ్ఞాన కేంద్రం, సిపిఎం పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. మెడికల్ క్యాంపులో 200 మంది పేషెంట్లకు హార్ట్ కు సంబంధించిన ఈసీజీ ఉచితంగా తీయించి డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచనలు సలహాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హార్ట్ ఎటాక్ వస్తే ఖరీదైన ఆపరేషన్ గా భావించారని ఇప్పుడు ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ వైద్యం ద్వారా తక్కువ ఖర్చుతో ఆపరేషన్ లు చేయడానికి వీలు ఏర్పడింది అని పేర్కొన్నారు.

# ప్రకృతిని దోచేస్తున్న అవినీతిగాంధారం



**ఖమ్మం, ఫిబ్రవరి 01, మహా:** ప్రకృతిని పరిరక్షించడంలో అటవీశాఖ ప్రధాన పాత్ర పోషిస్తుంటే, ఈ శాఖలోనే విస్తరించిన అవినీతి, అక్రమాల పరిస్థితి రోజురోజుకు పెరుగుతోంది. అడవుల పరిరక్షణ కోసం ఉద్దేశించిన చట్టాలు, నిబంధనలు ఇవాళ అమలు కాని పరిస్థితుల్లో ఉన్నాయి. దీనితో, ప్రభుత్వ ఆత్మవిశ్వాసం, ఆదాయం, పర్యావరణ పరిరక్షణ అన్నీ ముడిపడి ఉన్న వ్యవస్థ కూలిపోయింది. ముఖ్యంగా, కలప వ్యాపారం గుండా అటవీశాఖలో జరిగే అవినీతి ఒక పెద్ద సమస్యగా మారింది. అటవీశాఖ అధికారుల పాత్ర అంగీకరించి, నేరాలకు అండగా నిలిచింది. అవినీతిని అరికట్టడం, గట్టిగా నియంత్రించడం సరిగ్గా జరిగితే, అక్రమాలు అడ్డుకోవచ్చు. కానీ, అధికారుల పాత్ర, వారికి ఇస్తున్న లంచాలు, అటవీశాఖలోని వ్యవస్థే దీనికి గణనీయ కారణమైంది. అనుమతులు తీసుకోడానికి రైతులు , వ్యాపారులు కనీసం రూ. 20,000 నుంచి ?50,000 వరకు లంచాలు చెల్లించాల్సి వస్తుంది. నకిలీ పత్రాలు తయారు చేసి అనుమతులు ఇవ్వడం, నిబంధనల వల్ల వచ్చే ఇబ్బందులు ఎగ్గొట్టి లాంఛనాలుగా మంజూరు చేసే వ్యవస్థ అమలవుతుంది. అటవీశాఖలో ఉన్న చాలా అధికారులు వ్యాపారుల చేతిలో అడ్డగోలుగా నడిచే వ్యవస్థలో భాగస్వామ్యులై, ఈ వ్యాపారాన్ని కాపాడుతున్నారు. కలప వ్యాపారం: మాఫియా పాలన ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి జిల్లాల్లో కలప వ్యాపారం పూర్తిగా మాఫియా ద్వారా నడుస్తోంది. అనుమతుల పేరుతో, వ్యవస్థలను హేళన చేస్తూ, అక్రమంగా టేకు, నార వేప, ఎగిసే కలపలను తరలించడం జరుగుతోంది. ఇక్కడ పలువురు వ్యక్తులు వేల చెట్లను నరికేసి, ప్రభుత్వ అనుమతుల పేరుతో వాటిని అక్రమంగా మార్కెట్‌లో అమ్ముతున్నారు. అటవీశాఖలో ఉన్న కొన్ని పెద్ద పేర్లు, ప్రజ్ఞశాలి అధికారులు ఈ అక్రమ వ్యాపారాల్లో నికరంగా భాగస్వామ్యులై ఉన్నారు. లంచాల వ్యవస్థ తమ చేతుల్లో ఉండే పద్ధతుల ద్వారా జరిగి, అవినీతిని మరింత పెంచుతుంది. అటవీశాఖలో ఉన్న కొంతమంది అధికారులకు బ్లాక్ మెయిల్ చేసిన తరువాత, వ్యవస్థలో వాటిని వీలైనంత ఎక్కువగా అనుమతించేందుకు వ్యాపారులు వారి సహాయం తీసుకుంటారు. ఇందులో భాగంగా, కొంతమంది వ్యాపారులు తన చేతుల్లో ఉన్న కార్మికులను ఉపయోగించి టెక్నాలజీని పూనుకుని, లంచం లేకుండా ప్రభుత్వ పెద్దలను ఆశ్రయించి, అక్రమమైన వ్యాపారం కొనసాగిస్తున్నారు. అటవీశాఖలోని అవినీతి వ్యవస్థను అరికట్టడమే కాదు, రైతులపై సున్నితమైన దృష్టి పెట్టి, వారికి అన్ని అంగీకారాలు సరైన సమయంలో, నిబంధనలకు అనుగుణంగా ఇవ్వాలని అవసరం వున్నది. అటవీశాఖలోని అధికారులకు పరిష్కారాన్ని చేపట్టాలంటే, వారు తమ నైతిక బాధ్యతను గుర్తించాలి. అక్రమాలను తరిమికొట్టే చర్యలు, వారి మధ్య అవినీతిని తగ్గించే చర్యలు ఉండాలి. అప్పుడే అటవీ సంపద కనుమరుగు కాకుండా ఉంటుంది.

### వేల చెట్లు, వేల రూపాయలు

చాలా మంది అటవీశాఖ అధికారులతో కలిసి వేల చెట్లను అక్రమంగా నరికేస్తున్నారు. 100 చెట్లకు అనుమతి తీసుకున్నట్లు చూపించి, 500-600 చెట్లను నరికేసి, బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతూ లక్షల రూపాయల లాభాలను సంపాదిస్తున్నారు.

### నకిలీ పత్రాల సృష్టి

అనుమతి పత్రాలను నకిలీగా తయారుచేసి, అవి బాగా గుర్తించలేనంత ప్రతికూలంగా ఉండేలా విక్రయించడం జరుగుతోంది. ఈ పత్రాల ద్వారా అడవుల్లోని చెట్లను నరికి సరఫరా చేసే పరిస్థితి ఏర్పడింది.

మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మంలో నకిలీ కరెన్సీ తయారీ

# గుట్టురట్టు

## హైదరాబాద్‌లో విక్రయ యత్నం విఫలం

**హైదరాబాద్, ఫిబ్రవరి 1. మహా:** నకిలీ కరెన్సీ ముఠా అరెస్టుతో హైదరాబాద్‌లో సంచలనం నెలకొంది. పాత నేరస్తుడిగా గుర్తింపు పొందిన గుంటూరు వాసి పి. మురళీ కృష్ణ నకిలీ కరెన్సీ ముద్రణకు పాల్పడుతుండగా, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం అతడిని అరెస్ట్ చేశారు. ఒరిజినల్ కరెన్సీ రూ.14,000 ఇస్తే, లక్ష రూపాయల విలువైన నకిలీ కరెన్సీ అందజేస్తానని మురళీ కృష్ణ హైదరాబాద్‌లో రహస్యంగా ముఠా నడిపించేవాడు. నకిలీ నోట్లను తీసుకునేందుకు అతని వద్దకు వచ్చిన వ్యక్తి తీరుపై అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించడంతో ముఠా కార్యకలాపాలు వెలుగుచూశాయి. పోలీసుల విచారణలో మురళీ కృష్ణ ఖమ్మం ప్రాంతాన్ని తన నకిలీ కరెన్సీ తయారీ కేంద్రంగా మార్చినట్లు వెల్లడైంది. ఫోటోషాప్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న మురళీ కృష్ణ ప్రత్యేకంగా ఏర్పాటుచేసుకున్న ప్రింటింగ్ యంత్రాల ద్వారా లెడ్జర్ పేపర్ ఉపయోగించి రూ.500 నకిలీ నోట్లను అచ్చేస్తూ భారీగా వ్యాపారం సాగిస్తున్నాడని పోలీసులు గుర్తించారు. నగదు అవసరమైన వారికి తక్కువ ధరకే అందజేస్తానని నమ్మబలికి, డబ్బు వసూలు చేసి మోసం చేస్తున్నట్టు తేలింది. ఇదివరకే పలు వ్యాపారాల్లో నష్టపోయిన మురళీ కృష్ణ చీటింగ్ కేసుల్లో కూడా నేరచరిత్ర కలిగినట్టు పోలీసులు పేర్కొన్నారు. అతను గతంలోనూ నకిలీ కరెన్సీ కేసులో అరెస్ట్ అయినప్పటికీ, తిరిగి అదే మార్గాన్ని ఎంచుకున్నాడు. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న నకిలీ కరెన్సీని గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని ఇంట్లో సోదాలు నిర్వహించగా, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రింటింగ్ మెషీన్లు, కంప్యూటర్లు, నకిలీ కరెన్సీ తయారీకి అవసరమైన పేపర్లు, రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్, ఖమ్మం పరిధిలో నకిలీ కరెన్సీ వ్యాపారాన్ని ప్రోత్సహించే ముఠా పెద్దలను గుర్తించేందుకు పోలీసుల ప్రత్యేక బృందం ఆల్రెడీ ముఠాలో మరికొందరు ఉండొచ్చనే అనుమానంతో విచారణ కొనసాగిస్తున్నారు.



నకిలీ నోట్లను దూరప్రాంతాలకు సరఫరా చేసే ముఠా ఉన్నట్లు పోలీసుల అనుమానం. ఇందులో మరికొందరు కీలకంగా ఉన్నట్లు సంకేతాలు లభించడంతో విచారణను మరింత వేగంగా కొనసాగిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ కరెన్సీ ముఠాలు విస్తృతంగా విరుచుకుపడటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. నకిలీ కరెన్సీ సరఫరా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారు. నకిలీ కరెన్సీ ముద్రణను అరికట్టేందుకు పౌరులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద లావాదేవీలను నిర్వహించినా వెంటనే 100 నెంబర్‌కు సమాచారం అందించాలని పోలీసు ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంలో ఇటీవలి కాలంలో భారీగా నకిలీ కరెన్సీ రాకపోకలు జరుగుతున్నాయని, ఈ ముఠాలపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసినట్టు పోలీసులు తెలిపారు. ప్రధానంగా నగర శివార్లలో నకిలీ కరెన్సీ ముద్రణ సాగుతున్నట్లు ఆధారాలు లభించాయని, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా నకిలీ కరెన్సీ ముఠాల ఉనికి పెరుగుతుండటంతో కేంద్రం కూడా ఈ వ్యవహారంపై దృష్టిసారించింది. రిజర్వ్ బ్యాంక్ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని కొత్త భద్రతా ప్రమాణాలతో నోట్ల ముద్రణను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ముఠాల ఉనికి అంతమొందించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పౌరులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసుతో పాటు దేశవ్యాప్తంగా నకిలీ కరెన్సీ ముఠాలపై దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారని సమాచారం. నకిలీ కరెన్సీ ప్రింటింగ్ ప్రాసెస్‌కు ఉపయోగపడే మెటీరియల్స్ విక్రయించే దుకాణాలపై కూడా నిఘా పెట్టాలని అధికారులు భావిస్తున్నారు. ఈ కేసు మరింత దర్యాప్తుకు దారి తీసే అవకాశం ఉండటంతో పోలీసులు మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది.

### ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన నష్టం కలిగించే అంశం

నకిలీ కరెన్సీ ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు పోలీసులు చేపట్టిన చర్యలు ఎంతవరకు విజయవంతమవుతాయో చూడాలి. నకిలీ కరెన్సీ వ్యాపారం నడపడం నేరం మాత్రమే కాకుండా, ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన నష్టం కలిగించే అంశం కావడంతో దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఎవరైనా అనుమానాస్పదంగా భారీ మొత్తంలో నగదు మార్పిడి చేసేందుకు ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేట్ స్కూలు బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**వైరా, ఫిబ్రవరి 01, మహా:** వైరా పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ప్రధాన రహదారిపై ప్రైవేట్ స్కూలు బస్సు ఢీకొని 40 ఏళ్ల మోదుగు రవి అనే వ్యక్తి మృతి చెందాడు. మృతుడు వైరా మండలం దాసాపురం గ్రామానికి చెందిన వాడని పోలీసులు గుర్తించారు. ఈ ఘటన వివరాల ప్రకారం, ప్రైవేట్ స్కూలు బస్సును పోలీసులు పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో నిలిపి ఉంచారు. అయితే, మృతుడు మోదుగు రవి స్కూలు బస్సు పక్కన నిద్రిస్తున్నట్లు తెలిసింది. బస్సు డ్రైవరు నిద్రిస్తున్న వ్యక్తిని గుర్తించకుండా బస్సును నడిపాడు. అందువల్ల, బస్సు వెనక టైర్లు మృతుడి పై పడిపోయి అతను అక్కడే మృతి చెందాడు. ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. మృతదేహం పై పంచనామా చేసి, పోస్టుమార్టం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు విచారణ జరుపుతున్నారు.

## తాగునీటి కలుషితం కాకుండా చర్యలకు ఆదేశాలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 మహా:** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి ని అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది... మండలం లోని కొత్తకొత్తూరు, తిరుమలాపురం, నేలకొండపల్లి, నాచేపల్లి తదితర గ్రామాలలో శనివారం అధికారుల బృందం పర్యటించారు. ఆర్ డబ్ల్యుఎస్ డీఈఈ ఓం ప్రకాష్, ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ జె.మానిక్రావ్ లు పరిశీలించారు. వాటర్ ట్యాంక్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు ట్యాంకులు ఎక్కి పరిశుభ్రత ను పరిశీలించారు. బ్లీచింగ్ కలిపే విధానం పంపు ఆపరేటర్ల ను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు, వాటి పరిష్కారం గురించి స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు... వేసవి సమీపిస్తున్నందున్న ప్రజలు సందర్భంగా వారు మాట్లాడారు... వేసవి సమీపిస్తున్నందున్న ప్రజలు తాగునీటి సమస్యను అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తాగునీటి కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా లీక్ లు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమతంగా ఉండాలని ఆదేశించారు. తిరుమలాపురంతండా లో మంచినీటి కోసం గ్రామస్తులు ఆందోళన చేయటంతో వాటి పరిష్కారం కోరకు వెళ్లి ప్రత్యామ్నయ మార్గాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, ఆయా పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## రామదాసు జయంతి ఉత్సవాలు ప్రారంభం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 మహా:** పరమ భక్తగ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలు ధ్యాన మందిరంలో ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలలో భాగంగా తొలి రోజు భద్రాచలం దేవస్థానం ఏఈవో బీ.రామకృష్ణ ప్రారంభించారు. అంతకు ముందు గోపూజ, మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో నగర సంకీర్తన చేశారు. అనంతరం నూతన ఆడిటోరియంలో రామదాసు సంకీర్తనలు, విష్ణు సహస్రనామ పారాయణ, సంగీత కచేరీ కార్యక్రమాలు చేపట్టారు. నేలకొండపల్లి యువత ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రామదాసు విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, విద్వత్ కళాపీఠం ప్రతినిధులు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల విద్వత్ కళాపీఠం ప్రతినిధులు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, మామిడి వెంకన్న, జెర్రిపోతుల తదితరులు పాల్గొన్నారు.





# క్షణం... క్షణం భయం.. భయం

- శిథిలావస్థలో అంగన్‌వాడీ భవనం
- పట్టించుకోని ఐసిడిఎస్ అధికారులు
- ప్రత్యామ్నాయంగా ప్రాథమిక పాఠశాలలో నిర్వహణ
- నూతన భవనం మంజూరు చేయాలని తల్లిదండ్రులు ఆవేదన

**బోనకల్,ఫిబ్రవరి 01,మహా:** ఈ భవనం చుస్తే ఎథో పాడుబడ్డ భవనం లాగ కనిపిస్తుంది కదా .. ఐతే మిరు సాంబార్లో కాలు వేసినట్టే ఇధి పాడుబడ్డ భవనం కాదు అంగన్‌వాడీ కేంద్రం, మండల కేంద్రానికి 5కిమీ దూరంలో నారాయణపురం ఎస్సీ కాలనీలో ఉంది ఈ అంగన్‌వాడీ కేంద్రం.వివరాల్లలోకి వెలితే మండల పరిధిలోని నారాయణపురం ఎస్సీ కాలనీలో అంగన్వాడీ కేంద్రం1 కనీస వసతులు లేక శిథిలావస్థకు చేరి ప్రమాదపు అంచుల్లో ఉంది.ఈ అంగన్వాడి కేంద్రం1 లో ప్రీ స్కూల్ చిన్నారులు 16 మంది ఉన్నారు.సుమారు 40 సంవత్సరాలు దాటడంతో అంగన్వాడి భవనం శిదిటావస్థకు చేరింది.భవనం శిథిలావస్థలో ఉండటంతో పక్కనే గల ప్రాథమిక పాఠశాలలోని ఒక చాలీచాలని భోజనశాల గదిలో అంగన్వాడి కేంద్రాన్ని నిర్వహిస్తుంది టీచర్ కొంగల మేరీకుమారి.ప్రస్తుతం నిర్వహిస్తున్న భవనం కూడా పై కప్పు పెచ్చులు పెచ్చులుగా ఊడిపడడంతో పిల్లల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన భవనాన్ని మంజూరు చేయాలని తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు కోరుతున్నారు.




## ఆయాగ మారిన అంగన్వాడీ టీచర్

నారాయణపురం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రం-1లో ఆయగా పనిచేస్తున్న గుడిద నాగమణి గత ఏడు నెలలుగా ఎటువంటి సమాచారం లేకుండా గైర్హాజరవుతు ప్రవేట్ పనులకు స్థానికులు తెలిపారు.ఆయా విధులకు రాకపోవడంతో అంగన్వాడీ టీచర్ కొంగల మేరీ కుమారి ఏ ఆయా పనులు కూడా చేస్తూ,చిన్నారులకు విద్యా బోధన చేస్తుంది.

## నూతన భవన నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపాము

బోనకల్ మండల కేంద్రంలో నారాయణపురం సెక్టార్ సూపర్వైజర్ గా పని చేస్తున్న సునీతని మహా న్యూస్ వివరణ కోరగా సూపర్ వైజర్ సుజాత మాట్లాడుతూ తన సెక్టార్ పరిధిలో నారాయణపురం ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం-1,పెద్దబీరవల్లి అంగన్వాడి కేంద్రం-2లు శిథిలావస్థలో ఉన్నమాట వాస్తవమేనని,తాను పలుమార్లు అధికారుల దృష్టికి కూడా తీసుకు వెళ్లినట్లు ఆమె తెలిపారు.తాత్కాలికంగా అద్దె భవనాల్లో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించాలని అధికారులు తెలిపారని ఆమె అన్నారు.

ఎస్ సుజాత(సెక్టార్ సూపర్వైజర్)

## అత్యంత వైభవంగా విగ్రహాల ఊరేగింపు జలబిందెలతో మహిళలు భారీ ప్రదర్శన




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 మహా:** మండలం లోని కోనాయిగూడెం లో చిట్టి ఆంజనేయస్వామి దేవాలయం లో ధ్వజస్థంభం ప్రతిష్ట మహొత్సవం లో భాగంగా శనివారం ఆంజనేయస్వామి విగ్రహాలు, ధ్వజస్థంభం కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆటా, పాటలతో గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం ప్రతిష్టించనున్న ధృజస్థంభం కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు జలబిందెలతో బారీ ప్రదర్శన చేపట్టారు. జై శ్రీరామ, శ్రీ ఆంజనేయస్వామి నినాదాలతో గ్రామం మారుమోగింది. సాయంత్ర బలిహారణ కార్యక్రమం సందర్భంగా యువత కర్రలు పట్టుకుని కాపాలా కాచారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఇంగువ రామకృష్ణ, మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, గ్రామ పెద్దలు పగడాల సైదులు, తిగుళ్ల భాస్కర్, మేకల వెంకటేశ్వర్లు, కొచ్చేర్ల నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, తోట సురేష్, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో మెరిసిన కానిస్టేబుల్ ఉపేందర్



**ముదిగొండ ఫిబ్రవరి 1(మహా ):** మండల కేంద్రమైన ముదిగొండ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నేలమర్రి ఉపేందర్ పోలీస్ మీట్ ఆఫ్ స్టేట్ లెవెల్ హ్యాండ్ బాల్ విభాగంలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు కరీంనగర్ పిటిసి,సిటిసి లో జరిగిన పోటీల్లో మూడు జిల్లాల నుండి, ఏడుగురు కానిస్టేబుళ్లు,భద్రాద్రి జోన్ తరుపున రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనపరిచి తృతీయ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ ను కైవసం చేసుకున్నారు, హ్యాండ్ బాల్ పోటీల్లో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి ముదిగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నేలమర్రి ఉపేందర్ ప్రతిభ కనపరచడంతో బ్రాంజ్ మెడల్ ను సునాశయంగా సాధించారు.రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో గెలుపొంది తృతీయ బ్రాంజ్ మెడల్ అందుకున్న కానిస్టేబుల్ నేలమర్రి ఉపేందర్ ను ఆదివారం మదిగొండ సీఐ వడ్డేపల్లి మురళితోపాటు, పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బోనకల్ మండలంలోని బీటీ రోడ్లకు మహర్దశ



**బోనకల్, ఫిబ్రవరి 1,మహా:** మండలాల్లోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం కొరకు 14.09 కోట్ల రూపాయల నిధులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క విడుదల చేస్తూ జీవో జారీ **చేశారు.నిధులు విడుదల చేసిన బీటీ రోడ్ల వివరాలు**

1. రావినూతల నుంచి ఆల్లపాడు బిటి రోడ్డు (6కిమీ )నిర్మాణం కొరకు 8 కోట్ల రూపాయల నిధుల మంజూరు 2. బోనకల్ ఇందిరమ్మ డైరీ నుంచి రావినూతల వరకు బీటీ రోడ్ (2కిమీ )నిర్మాణం కొరకు 2 కోట్ల 75 లక్షలు నిధులు మంజూరు 3. రావినూతల నుంచి చిన్నబీరవల్లి వరకు వయా నారాయణపురం బీటీ రోడ్ (2.70కిమీ )నిర్మాణం కొరకు 3కోట్ల రూపాయల **33 లక్షల నిధులు మంజూరు ...**

బోనకల్ మండలంలోని పలు బీటీ రోడ్లకు భారీ ఎత్తున నిధులు విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగ సుధీర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
2-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# వర్గీకరణను అడ్డుకుంటే సహించం...

## డప్పు వాయిద్యాలతో భారీ ర్యాలీ....

### వర్గీకరణ వ్యతిరేకులకు గిద్దె గళం రామనర్సయ్య హెచ్చరిక

ముదిగొండ ఫిబ్రవరి 1(మహా ): ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా అడ్డుకుంటే సహించబోమని ప్రజా కళాకారులు గిద్దె గళం రామనర్సయ్య అన్నారు. వర్గీకరణ వ్యతిరేకులను ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న హైదరాబాద్ మహానగరంలో లక్షల డప్పుల, వేల గొంతుల కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముదిగొండలో శనివారం రాత్రి డప్పు వాయిద్యాలతో మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గిద్దె రామనరసయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గత సంవత్సరం ఆగస్టులో తీర్పు తీర్పునిచ్చిందన్నారు. ఈ తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. మరో పక్క మాల సోదరులు ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా అడ్డుకుంటూ ఆటంకాలు కల్పిస్తున్నారని. ఎన్ని ఆటంకాలు కల్పించిన ఎస్సీ వర్గీకరణను అమలు చేసేంతవరకు ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల పోరాటానికి యావత్తు దేశం మొత్తం జేజేలు పలికారన్నారు. 30 సంవత్సరాల మందకృష్ణ మాదిగ పోరాట చరిత్ర మాదిగ,మాదిగ ఉప కులాలకు తరతరాల భవిష్యత్తు అందిస్తుందన్నారు. ఈనెల 7న హైదరాబాదు నగరంలో జరిగే లక్షల డబ్బుల కార్యక్రమానికి మాదిగ జాతితోపాటు, సమాజంలో ఉన్న సబ్బండవర్గాల ప్రజలు మద్దతు ప్రకటించి, డప్పులతో కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరయ్యి మందకృష్ణ మాదిక్కు అండగా ఉంటామని చెప్పారన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశము న్యాయబద్ధమైందని,యావత్తు జాతి కుల,మతాలకతీతంగా హాజరుకానున్నారని ఆయన చెప్పారు. లక్ష డప్పుల, వేల గొంతుల కార్యక్రమం ప్రపంచ చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. మంద కృష్ణ మాదిగ పిలుపును అందుకొని ఏడో తారీఖున హైదరాబాదు మహానగరానికి భారీ సంఖ్యలో తరలివచ్చి లక్ష డప్పుల, వేల గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు ముదిగొండలో భారీ సంఖ్యలో సంస్కృతిక భారీ ప్రదర్శన,సభను నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా నాయకులనుతోపాటు, కార్యకర్తలను గిద్దె రామనరసయ్య అభినందించారు. అనంతరం గిద్ద గళం రామనర్సయ్య,పమ్మి రవిబాబు ఆధ్వర్యంలో ఆటపాటతో ధూంధాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ,జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి,మండల ఇన్చార్జి నూకల నాగేశ్వరరావు,ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ ఎల్ భద్రం,జిల్లా నాయకులు నందిగామ రాజ్ కుమార్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు,కట్టకూరు సురేష్,అడపా నాగేంద్రబాబు,ఇరుకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.